క్లుప్తంగా

యాదవ హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడిగా జనార్దన్‌యాదవ్



నియామకపత్రం అందుకుంటున్న జనార్దన్

ఆత్మకూరు (ఎస్) : యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా తగుళ్ల జనార్దన్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ప్లీనరీ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు మేకల రాముల యాదవ్ ఆయనకు నియామకపత్రం అందజేశారు.

వెంకటమ్మకు నివాళి



నివాళులర్పిస్తున్న వినోద్‌కుమార్

తిరుమలగిరి : కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తల్లి మర్రి వెంకటమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను మాజీ పార్లమెంట్ సభ్యుడు, ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భరత్ కుమార్‌రెడ్డి, శోభన్ బాబు, చింతల యాదగిరి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



తాటిపాములలో ఆర్థికసాయం అందజేస్తున్న యూత్ క్లబ్ సభ్యులు

తిరుమలగిరి : తాటిపాముల గ్రామంలో కారుపోతుల సంతోష్‌కుమార్‌కు కాలుకు గాయమై ఆపరేషన్ జరిగింది. అభ్యుదయ యువజన సమాఖ్య యూత్ ఆధ్వర్యంలో యూత్ క్లబ్ సభ్యులందరూ కలిసి ఆదివారం అతడికి రూ.14 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి కిరణ్, దయా యాదవ్, కోల మహేష్, ఉమేష్, మల్లేష్, రాజు, అంజి, నర్సయ్య, మురళి, బలరామ్, అవిలయ్య, మహేష్, సురేష్, సన్ని పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడికి పరామర్శ



సత్తయ్యను పరామర్శిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానందచారి, నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కుంభం సత్తయ్య ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకోవడంతో ఆదివారం అతడిని డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి పరామర్శించారు. పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, పెసర సతీష్‌రెడ్డి, నర్సింగ కృష్ణమూర్తి, సోమయ్య, శ్రీను, బాబూరావు, కొమిరెల్లి, తదితరులు ఉన్నారు.

చైత్ర బహుళ భాను సప్తమి పూజలు



పూజలు చేస్తున్న అర్చకులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ఆదివారం చైత్ర బహుళ భాను సప్తమి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష అభిషేకాలు, సహస్రనామార్చన జరిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబు అయ్యంగార్, పవన్‌కుమార్, పెద్దింటి రామకృష్ణచక్రవర్తి, భక్తులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

మోతె: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని ఓ గడ్డివాము దగ్ధమైంది. ఈ సంఘటన మోతె మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మట్టిపల్లి గంగరాజు తన వ్యవసాయ పొలం వద్ద గడ్డి వామును ఏర్పాటు చేశాడు. ఆ గడ్డివాముకు మధ్యాహ్నం ప్రమాదవశాత్తు నిప్పంటుకుంది. అది గమనించిన చుట్టు పక్కల రైతులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించగా మంటలు చల్లారకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపుచేశారు.

మధ్యాహ్న భోజనానికి వంటపాత్రలు

- ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ
- హర్షం వ్యక్తం చేస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు

పెన్‌పహాడ్ : మధ్యాహ్న భోజన నిర్వాహకులు కొంత కాలంగా వంట పాత్రలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. తక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో నిర్వాహకులు తమ ఇంటి నుంచి తెచ్చిన పాత్రల్లో వంటలు చేస్తుండగా మరికొన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు తమ సొంత డబ్బులతో వంట పాత్రలు కొనుగోలు చేసి ఇచ్చారు. అయితే ప్రభుత్వం ప్రస్తుతం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వంట పాత్రలు అందజేస్తోంది. పెన్‌పహాడ్ మండలంలోని మొత్తం 54



పెన్‌పహాడ్ : పాఠశాలకు వంట పాత్రలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ నకిరేకంటి రవి

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కొనసాగుతుండగా 30 పాఠశాలలకు వంటపాత్రలు మంజూరయ్యాయి. వీటిని ఎంఈఓ నకిరేకంటి రవి అన్ని పాఠశాలల హెచ్‌ఎంలతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులకు అందించారు.

జాజిరెడ్డిగూడెం మండలంలో 19 పాఠశాలలకు..

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని 6 జెడ్పీహెచ్‌ఎస్, రెండు యూపీఎస్, 11 ప్రాథమిక పాఠశాలలకు కొత్తగా వంట పాత్రల సరఫరా జరిగింది. ఈ సామగ్రిని విద్యార్థుల సంఖ్యను బట్టి పంపించారు. జాజిరెడ్డిగూడెం మండలంలో 19 పాఠశాలలకు గాను సుమారు 1500 మంది పిల్లలు ప్రతి రోజు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. 50లోపు పిల్లలు ఉన్న పాఠశాలలకు 20 వస్తువులు, 50 నుంచి 150 మంది పిల్లలు ఉన్న పాఠశాలలకు 28 వస్తువులు ఇలా.. విద్యార్థుల సంఖ్యను బట్టి వంట పాత్రలను పంపిణీ చేశారు. దీంతో మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు పాఠశాలల్లో వంట సామగ్రి సమస్య తీరిపోయింది.

సద్వినియోగం చేసుకోవాలి

గత కొంత కాలం నుంచి సామగ్రి లేక ఇబ్బందులు పడుతున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రభుత్వం సామగ్రి మంజూరు చేస్తోంది. వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. వంటలు చేసిన తర్వాత శుభ్రం చేసి భద్రపర్చుకోవాలి.



– నకిరేకంటి రవి, ఎంఈఓ, పెన్‌పహాడ్

అన్ని పాఠశాలలకు అందజేశాం

జాజిరెడ్డిగూడెం మండలంలోని 19 ప్రభుత్వ పాఠశాలలకు వంట సామగ్రి పంపిణీ చేశాం. వంటపాత్రలతో పాటు వంటలకు ఉపయోగించే ఇతర సామగ్రి వచ్చాయి. అన్ని పాఠశాలలకు సామగ్రి చేరింది. ఏజెన్సీల మహిళలకు వంట పాత్రల ఇబ్బంది తీరింది.



– బాలునాయక్, ఎంఈఓ, అర్వపల్లి

భూమాతను కాపాడుకుందాం



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు

సూర్యాపేట అర్బన్ : గ్లోబల్ వార్మింగ్ నుంచి భూమాతను కాపాడుకుందామని చండూరు ఆర్డీఓ వందనపు శ్రీదేవి అన్నారు. ఏప్రిల్ 22న నిర్వహించే ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యుడు వనమాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్లకార్డులతో గ్రీన్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. చెట్లని నరికివేయడం, చెరువులు, కుంటల స్థలాల్లో ఇళ్లు కట్టుకోవడం, వాహనాల ద్వారా వెలువడే కాలుష్యం తదితర పరిణామాల వల్ల గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోయిందని తెలిపారు. ప్రజలందరూ తప్పనిసరిగా తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని, ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతుగా ప్రయత్నాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్, ప్రధాన కార్యదర్శి తోట కిరణ్, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు మిర్యాల వెంకటేశ్వర్లు, సోమా హేమమాలిని, తల్లాడ రామచంద్రయ్య, దేవరశెట్టి నాగరాజు, సోమా సురేష్, కొక్కుల సంపత్, శ్రీవేంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఈటూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎస్‌ఆర్‌సీ డైరెక్టర్ సాయన్నను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

నాగారం : మండల పరిధిలోని ఈటూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో ఈటూరు గ్రామ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాలలో గత 25ఏళ్లుగా చదువుకున్న టెన్త్ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఆర్‌సీ డైరెక్టర్ డాక్టర్ బండి సాయన్న మాట్లాడారు. ఈటూరు పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. పాఠశాలలో పదవ తరగతిలో ఫస్ట్ క్లాస్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందజేస్తామని తెలిపారు. అనంతరం గత 25 సంవత్సరాల కాలంలో పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. అలాగే పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వాసం ప్రభాకర్, బాలల హక్కుల సమితి అధ్యక్షుడు డాక్టర్ గుండు కిష్టయ్య, చైల్డ్ వెల్ఫేర్ సొసైటీ మెంబర్ కన్నెబోయిన ఉప్పలయ్య, టిక్నో డీడ్ చైర్మన్ వంగూరి దామోదర్, కన్నెబోయిన రాముయాదవ్, గంగి అవిలయ్య, గంట సోమిరెడ్డి, ఎల్లాచారి, బ్రహ్మచారి, పేరాల యాదగిరి, ఎం.శ్రావణ్‌కుమార్, పి.గోపి, వంగూరి పూలమ్మ, పేరాల పూలమ్మ, పేరాల సోమయ్య, గణేష్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

అర్వపల్లి : అర్వపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంకుడుపాల రవి అనారోగ్యానికి గురికావడంతో ఆదివారం పలువురు నాయకులు ఆయనను పరామర్శించారు. పరామర్శించిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మండల కోఆర్డినేటర్ జీడి వీరస్వామి, మాజీ సర్పంచ్ పాలెల్లి సురేష్, నాయకులు మందుల అవిలయ్య, కొమారి మల్లయ్య, ఇటికాల చిరంజీవి, సిద్ధి రాము, జీడి వెంకన్న, మాతంగి నవీన్ తదితరులు ఉన్నారు.

వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి



వాహనదారుడితో మాట్లాడుతున్న ఎస్‌ఐ

అర్వపల్లి : వాహనచోదకులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్‌ఐ సీహెచ్.బాలకృష్ణ సూచించారు. ఆదివారం జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి తదితర ప్రాంతాలలో వాహనాలను తనిఖీచేశారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల పత్రాలను పరిశీలించారు. రోడ్డు నిబంధనలను పాటించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ రామకోటి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్లాసిక్ పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ

కోదాడరూరల్ : హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన తెలంగాణ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్–2025 పోటీల్లో కోదాడకు చెందిన ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమి క్రీడాకారులు ప్రతిభ చూపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో ఖ్యాతి అకాడమికి చెందిన పలువురు క్రీడాకారులు ఓవరాల్‌గా ద్వితీయ స్థానంలో నిలిచి పలు విభాగాల్లో పతకాలు సాధించినట్లు కోచ్ పాలడుగు ఖ్యాతి ఆదివారం తెలిపారు. క్రీడాకారులకు తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ పతకాలు అందజేశారు.

పీఏసీఎస్ మాజీ చైర్మన్ మృతి

చిలుకూరు : మండల పరిధిలోని బేతవోలు గ్రామానికి చెందిన బేతవోలు ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వనపర్తి సత్యం(80) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలకం

పెన్‌పహాడ్ : గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఎస్‌ఐ గోపీకృష్ణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాచారం, అనాజీపురం గ్రామాల్లో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామాల్లోని వ్యక్తులు ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడినా.. వారి సమాచారం వెంటనే పోలీసు సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. అనంతరం దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మిడిమేలపు దామోదర్ రెడ్డి, చెన్ను రమణారెడ్డి, బొల్లక బొబ్బయ్య, సైదులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాచారంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్న ఎస్‌ఐ గోపీకృష్ణ, దాతలు

బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి : ఈ నెల 27న వరంగల్‌లో జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. ఆదివారం మండల పరిధిలోని బాపన్ బావి తండాలో వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు భూక్య శ్రీను, వీరు నాయక్, భిక్షానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఈ నెల 27న వరంగల్ నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ.రజాక్ అన్నారు. ఆదివారం రజతోత్సవ సభకు చెందిన పోస్టర్‌ను పార్టీ కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరంమండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు వడ్డాణం మధుసూదన్, లావుడ్యా వెంకన్న, దామెర్ల వెంకన్న, రేసు వెంకన్న, వల్లపు యాకయ్య, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



తుంగతుర్తి : బాపన్‌బావితండాలో సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మద్దిరాలలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



ముక్తాకొత్తగూడెం కాటమయ్య గుడి సమీపంలో విరిగి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్‌స్తంభం



తాటిమొద్దునే విద్యుత్‌స్తంభంగా..

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ముక్తాకొత్తగూడెంలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉంది. గ్రామ శివారులోని కాటమయ్య గుడి సమీపంలోని రైతు పొలంలో కాసారం కింద స్తంభం విరిగి ప్రమాదకరంగా మారింది. గాలిదుమ్ము వస్తే స్తంభం విరిగి విద్యుత్ తీగలు పొలంలో పడే ప్రమాదం ఉంది. కాటమయ్య గుడి నుంచి ముక్తాకొత్తగూడెం గ్రామానికి మధ్యలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో తాటి మొద్దులను పాతి వాటిపై నుంచే విద్యుత్ వైర్లను లాగారు. అధికారులు నిత్యం అక్కడే తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు.

సన్నబియ్యం నిరుపేదలకు వరం

మునగాల : తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పథకం నిరుపేదలకు వరంగా మారిందని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కాలె సామియేల్ అన్నారు. ఆదివారం మండలంలోని కృష్ణానగర్‌లో పార్టీ నాయకుడు మిట్టగణుపుల రమేష్ నివాసంలో సన్నబియ్యంతో ఆయన భోజనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బేతం రామిరెడ్డి, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, నాయకులు ఎనుగుల నాగేశ్వరరావు, లింగయ్య, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి చట్టంపై అవగాహన

అనంతగిరి : మండలంలోని శాంతినగర్ శివారులో గల ఎస్‌డబ్ల్యూసీ గోడౌన్‌లో ఈ నెల 21న భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె.హిమబిందు ఆదివారం తెలిపారు. ఈ సదస్సు ఉదయం 11గంటలకు ప్రారంభంకానున్నట్లు పేర్కొన్నారు. మండల రైతులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ పి.రాంబాబు, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ హాజరవుతున్నట్లు తెలిపారు.

గడ్డికి నిప్పు.. పర్యావరణానికి ముప్పు

- అవగాహన లేక వరికొయ్యలకు నిప్పుపెడుతున్న అన్నదాతలు



వాల్యతండాలోని పొలంలో నిప్పు పెట్టడంతో కాలిన వరికొయ్యలు(ఫైల్)

చివ్వెంల : వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. ఒకప్పుడు కూలీల సహాయంతో వరిని కోసి బండ్ల ద్వారా పంటను కల్లాల్లోకి చేర్చేవారు. అనంతరం కూలీలు, కాడెద్దుల సహాయంతో బంతికొట్టి ధాన్యాన్ని, గడ్డిని వేరు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. ప్రతి ఒక్కరూ వరిని కోయడానికి యంత్రాలు వినియోగిస్తున్నారు. యంత్రాలతో పంటలు కోయించి గడ్డిని అవసరం ఉన్న రైతులు మాత్రమే ఇళ్లకు తీసుకువెళ్తున్నారు. మిగిలిన వారు గడ్డికి నిప్పుపెట్టి కాల్చివేస్తున్నారు. అయితే నిప్పుతో గడ్డిని, వరికొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోంది.

పర్యావరణానికి ప్రమాదం..

వరిగడ్డికి, వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో పెద్ద ఎత్తున పొగ మంటలు వ్యాప్తి చెంది వాతావరణం కాలుష్యం అవుతోందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. పొలాల్లోని గడ్డికి నిప్పు పెట్టకూడదని రైతులకు ఒకవైపు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు.

పశుగ్రాసం కొరత..

గతంలో వరిపంటలు కోతలు పూర్తయిన అనంతరం పశువులకు ఏడాదికి సరిపడ గడ్డిని వాముల రూపంలో నిల్వచేసుకుని పశువులకు ఆహారంగా వినియోగించేవారు. అయితే ఇప్పుడు యంత్రాల ద్వారా వరికోయడంతో పశుగ్రాసానికి తీవ్ర కొరత ఏర్పడుతోంది. ఒకప్పుడు గ్రామాల్లో ఉచితంగా లభించే గడ్డి ఇప్పుడు అత్యంత ఖరీదుగా మారింది. ఒకప్పుడు మోపుకు రూ.20నుంచి రూ.30 ఉండగా, ప్రస్తుతం రూ.80 నుంచి రూ.100 పలుకుతోంది. పశుగ్రాసం కొరతతో చాలా మంది రైతులు పశువులను సాదుకునేందుకు ఆసక్తి చూపడం లేదు.

అవగాహన కల్పిస్తున్నాం

పొలాల్లో గడ్డితోపాటు కొయ్యకాళ్లకు నిప్పు పెట్టకుండా మండలంలోని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. గడ్డికి నిప్పు పెట్టడం వల్ల జరిగే నష్టాలను వివరిస్తున్నాం. అయినప్పటికీ కొంతమంది రైతులు వరి గడ్డిని తగులబెడుతున్నారు.

– బి.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి

ఘనంగా ఈస్టర్ వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు మృతి నుంచి తిరిగి లేచిన మూడవ రోజైన ఆదివారంను ఈస్టర్‌గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. వేడుకల్లో పెద్దసంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చివ్వెంల : ఖాసీంపేట బెతెస్థ మినిస్ట్రీస్ చర్చిలో పాదశుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవులు



అర్వపల్లి : రామన్నగూడెంలోని కల్వరి ప్రేమ మందిరంలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



తిరుమలగిరిలోని సీఎస్‌ఐ చర్చిలో..



తిరుమలగిరిలో ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. తెల్లవారుజామున ఉషా పద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదసత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కాకులారపు రజిత, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, జయపాల్‌రెడ్డి, కోటిరెడ్డి, బెలిదె లక్ష్మయ్య, అర్చకులు భీంపాండే, మోనుపాండే, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పనిచేయని నిఘానేత్రాలు..

- గ్రామాల్లో మరమ్మతుకు నోచుకోని సీసీ కెమెరాలు


మద్దిరాల : నేరాల నియంత్రణలో ఎంతో కీలకంగా పనిచేసే సీసీ కెమెరాలు మండలంలోని పలు గ్రామాలలో అలంకార ప్రాయంగానే దర్శనమిస్తున్నాయి. చాలా వరకు సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. అయినా పట్టించుకునే వారే కరువయ్యారని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారుల వెంట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కూడా పనిచేయడంలేదు. దీంతో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు నేరస్తులను కనిపెట్టలేని పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికైనా సీసీ కెమెరాలు పనిచేసేలా చూడాలని, కొత్తవి ఏర్పాటు చేసేందుకు దాతలు సహకరించాలని పలువురు కోరుతున్నారు.



కుంటపల్లిలో పనిచేయని సీసీ కెమెరా

పనిచేయడం లేదు


మండలంలోని కుక్కడం, కుంటపల్లి, రెడ్డిగూడెం, మద్దిరాల, పోలుమల్ల తదితర గ్రామాలలో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ అవి పనిచేయడం లేదు. దీంతో ప్రమాదాలు చేసిన నేరస్తులు తప్పించుకుంటున్నారు. నేరాలను క్షణాలలో ఛేదించే ఈ సీసీ కెమెరాలను వెంటనే బాగు చేయించాలి. నేరాలను అదుపు చేయాలి.



– ప్రసాద్, కుంటపల్లి

రిపేరు చేయిస్తున్నాం

మండలంలో మొత్తం 187 సీసీ కెమెరాలు ఉన్నాయి. వాటిలో 105 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయి. మిగిలిన వాటిని త్వరలో రిపేరు చేయిస్తాం. గతంలో సీసీ కెమెరాల బాధ్యతలను గ్రామ పాలకులు చూసుకునేవారు. కానీ ప్రస్తుతం గ్రామాలలో వాటిని చూసుకునే వారు లేక రిపేరుకు వస్తున్నాయి.



– ఎం.వీరన్న, ఎస్‌ఐ

బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాల పంపిణీ



అంబేడ్కర్ చిత్రపటాలతో గ్రామస్తులు

మునగాల : మండలంలోని కలకోవలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ అంబేడ్కర్ చిత్రపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన చిర్రా గోపరాజు (మాదాపూర్ ఎస్‌ఐ) ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ గ్రామంలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు. యువత విద్యను మధ్యలోనే వదిలేయడంతో పెడదోవ పట్టే అవకాశం ఉందన్నారు. యువత విద్యకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పాతకొట్ల బాలయ్య, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు మాతంగి ఏసుబాబు, స్వేరో మండల అధ్యక్షుడు గద్దల మోహన్‌కుమార్, కుడుముల వెంకటేశ్వర్లు, పాతకొట్ల లింగయ్య, మునగలేటి తిరపయ్య, కుడుముల భిక్షం, మునగలేటి శ్రావణ్, మునగలేటి విగ్నేష్, మునగలేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.